



# 3వ ప్రపంచ అవ్వ - తాతయ్యల మరియు వయోవృద్ధుల దినోత్సవం

## ఆదివారం 23 జులై 2023.

## ప్రధానాంశము -

## "ఆయన కనికరము తరతరముల వరకు ఉండును. (లూకా 1:50)

## పరిశుద్ధ దివ్యపూజ బలి.

## సామాన్య 16వ ఆదివారము.

### స్వాగత పరిచయ పలుకులు:

(మన ప్రియతమ అవ్వ - తాతలకు, మరియు వయో వృద్ధులను ప్రేమతో ఆహ్వానించి, వారిని దేవాలయములో మొదటి వరసలో ఆసీనులు కావాలని ఆహ్వానించుదాం)

ఈ రోజు విశ్వశ్రీసభ 3వ ప్రపంచ అవ్వ - తాతలు మరియు వయోవృద్ధుల దినోత్సవమును కొనియాడుతుంది. 2021 సం॥లోనే మన పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపు గారు ఈ రోజు వయో వృద్ధులను మనం స్మరించాలని ప్రకటించారు. ఎందుకంటే తరాల మధ్య వారదులు మన వృద్దులు. నేటి యువతకు, చిన్నారి బిడ్డలకు వారి విశ్వాస అనుభవ పాఠాలను అందజేస్తున్నారు. అలాంటి అనుభవజ్ఞులను మనము తరచూ మరిచిపోతుంటాము.

2024 సం॥రమునకు గాను పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపు గారు ఎన్నుకొన్న ప్రధానాంశము "ఆయన కనికరము తరతరముల వరకు ఉండును" (లూకా 1:50). ఈ వాక్యమును ధ్యానిస్తూ, మన సమాజంలో, కుటుంబములో ఉన్న వయోవృద్దుల కొరకు ప్రార్థించాలి. వారి మాటల ద్వారా, క్రియలద్వారా దైవ ప్రేమను ఇతరులకు పంచి దేవుని కృపావరాలను పొందాలని విన్నవించుదాం.

తన సందేశంలో పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారు "ఆయన కనికరము తరతరముల వరకు ఉండును" (లూకా 1:50). ఈ ప్రధానాంశములో 'కన్యమరియ ఎలిజబేతమ్మను దర్శించుట' (లూకా 1:39-56) ఆనంద దాయకమైన సంఘటనను గుర్తుచేసుకున్నారు.

ఆ ఇద్దరు పుణ్యస్త్రీల పైన ఆత్మ సర్వేశ్వరుడు దిగివచ్చారు. దైవ చిత్తాన్ని అంగీకరించిన మరియతల్లి, మానవాళిపై దేవుడు చూపించు అపారమైన ప్రేమకు సమాధానంగా ఆమె దేవునికి స్తోత్రగీతం పాడుతూ "ఆయన కనికరము తరతరముల వరకు ఉండును" అని స్తుతించారు.

తమ సందేశంలో పాపుగారు, ఆ ఆత్మ అన్ని కాలాలలో ఉన్న వృద్దులను, యువతను, చిన్నారి బిడ్డలను దీవించి నడిపిస్తుందని గమనించారు.

దివ్యపూజ బలిని ప్రారంభించినప్పుడు, వెలుగుతున్న క్రొవ్వొత్తి దేవుడు మన చుట్టూ మనయందు ఉన్నారని గుర్తు చేస్తుంది. మానవాళి జీవితాన్ని సమృద్ధిగా ఫలింపచేసే దేవుని మంచి తనానికీ సంకేతాలు మన ప్రియతమ వృద్ధులు. మన వృద్ధులు ఆశకు చిహ్నం, వీరిపై ఆధారపడే నేటి యువతరానికి, వృద్ధులు విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం. ఓ వయోవృద్ధులారా! మీరు ఎంతో విలువైనవారు, ప్రేమించబడదగిన వారు, పట్టించుకొనవలసిన వారు మరియు మీరు ఎంతో అవసరమైనవారని మేము మీకు ప్రేమతో తెలియజేస్తున్నాము. మనం పొందబోవు వెలుగు, మన జీవితంలో, మనం స్పర్శించిన వారి జీవితంలో ఇంకా గొప్ప వెలుగును నింపునుగాక. తద్వారా మీద్వారా, మీ పట్టుదల వలన దేవునియందు మీకు ఉన్న ప్రగాఢ విశ్వాసము వలన అందరు దైవ ప్రేమను చూసి, అనుభవింతురు గాక!

## ప్రవేశగీతం:

**దివ్య పూజ బలి ప్రారంభం**

**- పశ్చాత్తాప క్రియ**

**- మహిమ గీతము**

## దైవ వాక్యార్చన

**మొదటి పఠనము - సీరా. పు 12:13, 16-19**

**భక్తి కీర్తన - కీర్తన 86: 5-6, 9-10, 15-16**

**రెండవ పఠనము - రోమా 8:26-27**

**సువిశేషమునకు ముందు వచనము - మత్తయి 11:25**

**సువిశేష పఠనము - మత్తయి 10:26-33**

## ప్రసంగం

**విశ్వాస ప్రమాణము**

**విశ్వాసుల విజ్ఞాపన ప్రార్ధన**

**గురువు-** దేవుని ప్రేమ మనపై శాశ్వతముగా ఉండునుగాక. దేవుడు మనకు దయచేసిన విలువైన వరంలాంటి వారు మన వృద్ధులు, అందుకు దేవునికి వందనాలు. వయో వృద్ధులందరిని దేవుడు దీవించాలని, వారి విన్నపాలను మన్నించాలని ప్రార్దించుదాం.

**అందరు** - ఓ ప్రభువా! మీ బిడ్డల ప్రార్ధన ఆలకించండి.

1. శ్రీసభ పాలకులైన పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారిని, పీఠాధిపతులను, గురువులను, మఠవాసులను, సకల విశ్వాసులను దేవుడు దీవించాలని ప్రార్ధించుదము. వయోవృద్ధులందరి బాగోగులను చూసుకొనే విధంగా మనలనందరినీ దేవుడు దీవించమని....

**అందరు -** ఓ ప్రభువా! మీ బిడ్డల ప్రార్ధన ఆలకించండి.

2. మన అవ్వ-తాతల మరియు వృద్ధుల కొరకు ప్రార్ధించుదము! దేవుడు వారికి మంచి ఆరోగ్యం, ఆనందం, శాంతి సమాధానాలు దయచేయమని....

**అందరు -** ఓ ప్రభువా! మీ బిడ్డల ప్రార్ధన ఆలకించండి.

3. మన కుటుంబంలో జీవిస్తున్న అవ్వ తాతల కొరకు ప్రార్ధించుదము. వారు ఒకరినొకరు గౌరవించు కుంటూ మరియు ప్రేమతో జీవించే భాగ్యము దయచేయుమని....

**అందరు -** ఓ ప్రభువా! మీ బిడ్డల ప్రార్ధన ఆలకించండి.

4. కుటుంబాలు విడిచిపెట్టిన వృద్ధులందరి కొరకు ప్రార్ధించుదము. వారు బాధను, ఒంటరితనానికీ స్వస్థిపలికి, ప్రేమను పంచే వారి సన్నిధానములో దైవ ప్రేమను పొందే భాగ్యం దయచేయమని......

**అందరు -** ఓ ప్రభువా! మీ బిడ్డల ప్రార్ధన ఆలకించండి.

5. మన వ్యక్తిగత ఉద్దేశ్యాల కొరకు ప్రార్థించుదము. ప్రభువు తన ప్రేమను, దయను మనపై కురిపించి, దీవించమని....

**అందరు -** ఓ ప్రభువా! మీ బిడ్డల ప్రార్థనల నాలకించండి.

**గురువు- ప్రార్థించుదము:** దయగల మా ప్రభువా! మా విశ్వాసానికి మరియు విలువలకు బలము, మూల స్థంభాలుగా ఉన్న మా వృద్ధులందరి కొరకు మేము చేయు మా విన్నపాలను దయతో ఆలకించి, దీవించమని మా నాధుడైన యేసుక్రీస్తు ద్వారా మనవి చేయుచున్నాము. ఆమెన్.

**అర్పణ కానుకలను సమర్పించుట:** (వృద్ధులు కానుకలను ప్రదర్శనలో తీసుకొని రావటం)

**అప్ప ద్రాక్ష రసములు :** (ఇద్దరు అవ్వ తాతలు తీసుకొని రావాలి)

**క్రొవ్వొత్తి** : (యువకుడు / యువతి తీసుకొని రావాలి)

**పూజ పాత్ర, ద్రాక్ష రసము మరియు నీరు :** (ఇద్దరు భార్యా భర్తలు (పెద్దవారు) తీసుకొని రావాలి)

## సత్ప్రసాద స్వీకరణానంతర ప్రార్థన:

### అవ్వ తాతలు మరియు వయోవృద్ధులు జపించే ప్రార్థన :

మాకు దీర్ఘాయువును దయచేసినందుకు, మీయందు ఆశ్రయం పొందిన వారిని, మీయందు మంచి ఫలాలను పొందటానికి మాకు మీ కృపను దయచేసినందుకు .. ఓ ప్రభువా మీకు వందనాలు.

ఓ ప్రభూ! నేను వెనకడుకు వేసిన సందర్భాలకు / మరియు భ్రమలో గడిపిన సందర్భాలకు నన్ను క్షమించండి. నా బలం క్షీణించినపుడు నన్ను విడిచి పెట్టకండి.

మీరు నాకు ఇచ్చే భవిష్యత్తును, మీరు నాకు అప్పగించిన కార్యాన్ని మరియు మీ కీర్తిని నిరంతరం గానం చేయుటకు నాకు కావలసిన ధృఢ చిత్తాన్ని కావలసిన నిరీక్షణను దయచేయండి.

నూతన జీవితాన్ని తీర్చి దిద్దుటకు నన్ను ఒక శిల్పిగా మార్చు, నా మనవళ్ళకు, మనవరాళ్ళకు మరియు నీలో ఆశ్రయం పొందే చిన్నారులందరికీ కావలిగా ఉండండి.

ఓ దేవా ఫ్రాన్సిస్ పాపు గారిని కాపాడండి. మరియు ప్రపంచాన్ని ఒంటరితనం నుండి విడిపించడానికి మీ శ్రీసభను నడిపించండి. మమ్ములను శాంతి మార్గంలో నడిపించండి. ఆమెన్.

## చివరి ఆశీర్వాదం:

**గురువు :** చివరి ఆశీర్వాదం కోసం ప్రార్దించుదాం.

(గురువు ప్రార్థన చెబుతున్నప్పుడు, వృద్ధులపై చేతులు చాచమని సంఘాన్ని ఆహ్వానించండి.)

## దీర్ఘాయువు కొరకు ఆశీర్వాదం:

దయగల దేవుడు మీ పిల్లలకు దీర్ఘాయువును బహుమతిగా ఇచ్చారు. వారికి మీ ఆశీర్వాదం ఇవ్వండి.. ఆమెన్.

మీ బిడ్డలకు దీర్ఘాయువు అనే వరాన్ని దయచేసి, దయగల దేవా! మీ దీవెనలు వారిపై కురిపించండి.. ఆమెన్

మీ ఉనికి యొక్క మాధుర్యాన్ని మరియు బలాన్ని వారు అనుభవించునట్లు చేయండి. గతంలో లాగా మీ దయలో వారిని సంతోషించనివ్వండి మరియు భవిష్యత్తులో నిత్యమైన నిరీక్షణతో వారు జీవించునట్లు వారిని దీవించండి. స్తుతి మరియు ఘనత ఎల్లప్పుడూ మీకే చెందును గాక.. ఆమెన్.

## విచారణలో పాటించదగ్గ కొన్ని మార్గదర్శకాలు:

పూజానంతరం వయోవృద్ధులను గులాబీ పువ్వుతో/ బహుమతులతో/ జపమాలతో సత్కరించండి. (విచారణ యువత ఈ కార్యక్రమాన్ని చెయ్యవచ్చు)

ఒంటరిగా ఉన్న వృద్ధులను పరామర్శించడం, ఒంటరిగా ఉన్న వృద్ధులను సందర్శించమని యువతను ప్రేరేపించండి. యువత ద్వారా పాపు గారి సందేశం ఒంటరి వృద్ధులకు చేర్చండి.

ప్రత్యేక దివ్యబలిపూజకు హాజరు కాలేని వారిని గురువు సందర్శించి, వారికి దివ్యసత్ప్రసాదాన్ని అందించవచ్చు.

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం కోసం వారితో కలిసి ఆయత్తపడుట ప్రధానంగా వృద్ధులను దృష్టిలో పెట్టుకొని ఆరోజు కార్యక్రమాలను నిర్ణయించుకోండి.

వీలైనంత ఎక్కువ మంది వృద్ధులు వ్యక్తిగతంగా ఆదివారం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనేలా సోషల్ మీడియా/ఫోన్ మరియు ఇతర సమాచార మాధ్యమాల ద్వారా వారిని ప్రోత్సహించండి.

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం కోసం యువతను సిద్ధపరచవచ్చు. దానిని వివరించడానికి మరియు వారి సందర్శనల ద్వారా వారు వీలైనంత ఎక్కువ మంది వృద్ధులను చేరుకునేలా విచారణలోని యువతను కొన్ని వారాల ముందు నుండే సిద్ధపరచండి.

యువకులు ఈ దినోత్సవాన్ని ప్రోత్సహించడానికి సామాజిక ప్రచారాలను ఉపయోగించవచ్చు.

దివ్యబలిపూజలో వచ్చే కానుకలలో కొంత భాగాని ఉపయోగించి పేదలైన వయోవృద్ధులకు సహాయం చేయవచ్చు.

అవ్వ - తాతలు / వృద్ధులను సంతోష పెట్టుటకు ప్రత్యేక కార్యక్రమాలను చెయ్యండి.

## 3వ ప్రపంచ అవ్వ - తాతల మరియు వయో వృద్ధుల దినోత్సవ ప్రార్ధన :

విశ్వాసానికి నమ్మకానికి తల్లివైన కన్య మరియమ్మ, దీన మానవాళికి సుమాతృక మీరు.

మీ వలే మేము దైవ చిత్తాన్ని అంగీకరించి, దేవుని స్తుతించి, ఘనపరిచే భాగ్యం దయచేయండి.

మా హృదయమును ఎరిగిన ధైర్యశీలివైన ఓ మరియ తల్లీ నిరుత్సాహము మా దరికి చేరకుండా మమ్ము కాపాడండి.

ఓ తల్లీ! మా జీవితాలను మీ చేతికి అప్పగించు చున్నాము.

మా గాయాలకు స్వస్తత దయచేయండి.

మా జీవిత ప్రయాణంలో ఎల్లపుడు మాకు తోడుగా ఉండండి

.ఓ ప్రేమగల తల్లీ! మీ సన్నిధిలో మాకు ఆనందం, సంతోషం, మా కుటుంబాలను ఐక్యపరచండి.

మా మనవరాళ్ళకు, మనవళ్ళకు మరియు యువతీ యువకులకు దైవ ప్రేమను పంచే

సాధనాలుగా మమ్ము దీవించండి.

తద్వారా మేము వారితో కలిసి ప్రార్ధిస్తూ, వారి కొరకు ప్రార్ధించ కృపను మాకు ప్రసాదించండి.

ఓ తల్లీ! ఆత్మ సర్వేశ్వరుడు మా కొరకు ఎల్లప్పుడూ ప్రార్ధించును గాక.

మా బలహీనతలో మాకు బలం దయచేయండి.

మా హృదయాన్ని ఓదార్పుతో నింపండి.

యువతకు విశ్వాస ఫలాలను పంచే విధముగా మమ్ము దీవించండి!

ఈ జీవితం అశాశ్వతమని తెలుసుకొని ఇతరులకు సాక్షిగా జీవించే భాగ్యం దయచేయండి.

చివరికి తండ్రి ఒడిలో సేద తీర్చుకునే కృపను మాకు ప్రసాదించండి... అమెన్.